News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :55 | ఖమ్మం | శుక్రవారం, ఏప్రిల్ 12, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కేసీఆర్ ఎప్పుడు జైలుకు పోతాడో తెలియదు

- పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మునిగిపోవడం ఖాయమని వ్యాఖ్య
- సూట్ కేసుల్లో పైసలు ఉన్న వెంకట్రామిరెడ్డికి టిక్కెట్ ఇచ్చారన్న రఘునందన్ రావు
- సిద్దిపేటలో హరీశ్ రావుకు వచ్చిన మెజార్టీని క్రాస్ చేస్తామని ధీమా



**సీకే న్యూస్ హైదరాబాద్ :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎప్పుడు జైలుకు పోతాడో తెలియదని మెదక్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ బూత్ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా మునిగిపోవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ మునిగిపోతున్న టైటానిక్ పడవ వంటిదన్నారు. మెదక్ పార్లమెంట్ నుంచి జై తెలంగాణ అన్నవాళ్లకు బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వలేదని

వివరాలు 2లో..




# మరోసారి కవిత అరెస్ట్..

## నేడు తీహార్ జైలు నుంచి సీబీఐ ఆఫీసుకు

- ఈ సారి సీబీఐ వంతు
- లిక్కర్ స్కాం అవినీతి కేసులో యాక్షన్
- నేడు తీహార్ జైలు నుంచి సీబీఐ ఆఫీసుకు
- కోర్టులో హాజరు పర్చనున్న అధికారులు
- 10 రోజుల పాటు కస్టడీ కోరుతు పిటిషన్!

**సీకే న్యూస్ హైదరాబాద్ :** లిక్కర్ స్కాం కేసులో నిందితురాలిగా తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సీబీఐ అరెస్టు చేసింది. ఈ మేరకు రేపు తీహార్ జైలు నుంచి సీబీఐ ఆఫీసుకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కోర్టులో హాజరు పర్చడంతోపాటు పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పిటిషన్ వేసేందుకు సీబీఐ సిద్ధమైంది. ఆమె తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరుతూ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించిన విషయంత తెలిసిందే. ఆమె బయటికి వెళ్తే సాక్షాలను తారుమారు చేస్తారని, బెయిల్ ఇవ్వవద్దని ఈడీ కోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఈడీ వాదనతో ఏకీభవించిన కోర్టు కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది.

### 6న జైలులో ప్రశ్నించిన సీబీఐ

ఈ నెల 6న తీహార్ జైలులో ఉన్న కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించారు. కోర్టు ఆదేశాల ప్రకారం తీహార్ జైలుకు వెళ్లిన అధికారులు కవితను ఇంటరాగేషన్ చేశాకే ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. అయితే అంతకుముందు కవిత తనకు సీబీఐ విచారణ నుంచి మినహాయించాలని కోరుతూ కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ విచారణకు స్వీకరించే లోపే కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించడం గమనార్హం.

### అరెస్టుల పరంపర ఇలా..

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను మార్చి 15న ఈడీ అరెస్టు చేసింది. ప్రివెన్షన్ ఆఫ్? మనీలాండరింగ్ యాక్టు ప్రకారం కవితను అరెస్టు చేసిన ఈడీ తొలుత ఏడు రోజులు ఆ తర్వాత మూడు రోజులు కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించింది. తర్వాత కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో ఆమె ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. లిక్కర్ స్కాం కేసులో అవినీతిపై విచారిస్తున్న సీబీఐ ఇటీవలే ఆమెను ప్రశ్నించింది. సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి కవిత కుట్ర చేశారని సీబీఐ పేర్కొంది. సౌత్ గ్రూపుకు ఆప్‌కు మధ్య కవిత దళారిగా వ్యవహరిస్తూ 100 కోట్ల ముడుపులు చెల్లించడంలో కీలకపాత్ర పోషించారని సీబీఐ అభియోగం మోపింది. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుంది. ఐపీసీ 120బీ కింద కుట్ర కోణంలోనూ విచారణ జరుపుతోంది. ఈ క్రమంలోనే కవితను అరెస్ట్ చేసినట్టు సీబీఐ ఇవాళ ప్రకటించింది. రేపు కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ తరలిస్తారు. ఆ వెంటనే కోర్టులో ప్రవేశపెట్టి 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరేందుకు సీబీఐ రెడీ అవుతోంది.

## తెలంగాణలో త్వరలోనే ఇందిరమ్మ కమిటీలు.. అన్ని పథకాలు ఈ కమిటీల ద్వారానే..!

- ఒక్కో కమిటీలో ఐదుగురు సభ్యులు
- ఒక్కో సభ్యుడికి నెలకు రూ. 6 వేల గౌరవ వేతనం
- రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 80 వేల మంది సభ్యులను నియమించే అవకాశం

**సీకే న్యూస్ హైదరాబాద్ :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ఇందిర మ్మ కమిటీలను చేయబో తోంది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఈ కమిటీల ద్వారానే ప్రతి ఇంటికీ చేరనున్నాయి. ఏ పథకానికైనా లబ్ధిదారులను ఈ కమిటీల ద్వారానే ఎంపిక చేస్తారు. ఒక్కో



వివరాలు 2లో..

## దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేసిన దార్శనికుడు నమో!

- కోయంబత్తూరులో బీజేపీ అభ్యర్థి అన్నామలై తరపున లోకేశ్ ప్రచారం
- పీలమేడు సభకు హాజరు
- సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలకు ప్రతిరూపం మోదీ అని కితాబు
- అన్నామలైని గెలిపిస్తే కోయంబత్తూరు గొంతుకై పోరాడతారని పిలుపు

వివరాలు 2లో..

**సీకే న్యూస్ హైదరాబాద్ :** సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలకు ప్రతిరూపం ప్రధాని నరేంద్రమోదీ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కొనియాడారు. కోయంబత్తూరు ఎంపీ అభ్యర్థి, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కుప్పుస్వామికి మద్దతుగా పీలమేడు ప్రాంతంలో తమిళనాడు బీజేపీ ఆధ్వర్యాన నిర్వహించిన బహిరంగ సభలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ...



## తెలంగాణ ప్రగతిలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉంది

- బహుజన కులాలు అన్ని రంగాల్లో సమానత్వం సాధించేలా కృషి చేయడమే ఘనమైన నివాళి అన్న మాజీ సీఎం
- గత ప్రభుత్వంలో పదేళ్లు వివిధ కార్యక్రమాలు చేపట్టామని ప్రస్తావన
- బహుజన బాంధవుడు పూలే 198వ జయంతి సందర్భంగా స్పందించిన బీఆర్ఎస్ అధినేత

వివరాలు 2లో..



## కాంగ్రెస్ గెలిస్తే మతకల్లోలాలు, కర్ఫ్యూలే ఉంటాయి

- తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు అన్ని వర్గాల ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపణ
- తెలంగాణ నుంచి ఢిల్లీకి వందల కోట్ల రూపాయలు పంపిస్తున్నారని ధ్వజం
- కాంగ్రెస్ తెలంగాణలో తెచ్చిన మార్పు ఇదేనా? అని నిలదీత
- కేంద్రంలో ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే మూడు నెలలకో ప్రధాని మారుతారని ఎద్దేవా

**సీకే న్యూస్ హైదరాబాద్ :** కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కనుక దేశవ్యాప్తంగా మతకల్లోలాలు, కర్ఫ్యూలే ఉంటాయని కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని వర్గాల

వివరాలు 2లో..



## చంద్రబాబు గెలిస్తే వాలంటీర్ల స్థానంలో మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయి

- వాలంటీర్లపై చంద్రబాబు, దత్తపుత్రుడు గతంలో విషం చిమ్మారన్న సజ్జల
- ఇప్పుడు ఎన్నికల వేళ వారిపై ప్రేమ చూపిస్తున్నారని విమర్శలు
- నాలుగు ఓట్ల కోసం బూటకపు హామీలు ఇస్తున్నారని ఆగ్రహం

వివరాలు 2లో..



# కేసీఆర్ ఎప్పుడు జైలుకు పోతాడో తెలియదు

- మొదటి పేజి తరువాయి
విమర్శించారు. మెదక్‌లో తెలంగాణవాదులు అభ్యర్థులుగా దొరకలేదా అని ప్రశ్నించారు.
ప్రజలు ఓటేసి గెలిపించరని భావించిన బీఆర్ఎస్... సూట్‌కేసుల్లో పైసలు ఉన్న వెంకట్రామిరెడ్డికి టిక్కెట్ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాళ్లు మొక్కి ఒక్కరూపాయి ఖర్చు లేకుండా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీ అయ్యారన్నారు. వరి వేస్తే ఉరి అన్న వెంకట్రామిరెడ్డి మెదక్‌కు వచ్చి రైతుల ఓట్లు ఎలా అడుగుతాడు? అని ప్రశ్నించారు.
ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ డబ్బులు పంచితే వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నుంచి హరీశ్ రావును బీట్ చేసే స్థాయిలో ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఒక్క ఓటు ఎక్కువొచ్చినా సిద్దిపేట నుంచి హరీశ్‌ను కరీంనగర్‌కు పంపిస్తానన్నారు. ముఖ్యమంత్రిగా ఉండి ఏం చేయవచ్చునో ఫోన్ ట్యాపింగ్ ద్వారా కేసీఆర్ చెప్పారని ఎద్దేవా చేశారు. నాలుగు పార్టీలు మారిన వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఎలా ఇచ్చింది? అని నిలదీశారు. మెదక్‌లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**ఆదిలాబాద్‌లో భారీ మెజార్టీ**
ఆదిలాబాద్ లోక్ సభ నుంచి బీజేపీ అభ్యర్థిని రెండు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గాలి వీస్తోందన్నారు. తెలంగాణ నుంచి కనీసం 12 సీట్లు గెలుస్తామన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సగం సీట్లలో కూడా పోటీచేయడం లేదని ఎద్దేవా చేశారు.

**రేవంత్ రెడ్డి గోల్ మాల్ చేసి ముఖ్యమంత్రి అయ్యారు: ఈటల రాజేందర్**
రేవంత్ రెడ్డి గోల్ మాల్ చేసి ముఖ్యమంత్రి పదవీ ఎగిరేసుకుపోయారని ఈటల రాజేందర్ అన్నారు. దేశమంతా అబ్ కీ బార్ చార్ సౌ బార్ అని అంటోందన్నారు. రేవంత్, కేసీఆర్‌లాగా ప్రధాని మోదీ అమలుచేయలేని హామీలు ఇవ్వలేదన్నారు. పాలన చూసి ఓటేయాలని మోదీ గతంలోనూ చెప్పారని... అందుకే అప్పుడు 330 సీట్లు ఇచ్చారని పేర్కొన్నారు. ఎన్నో హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ హామీలపై వేటాడి వెంటపడుతామన్నారు. ప్రాజెక్టులలో నీళ్లు ఉన్నప్పటికీ పాలనలో సమన్వయం లేక పంటలు ఎండుతున్నాయన్నారు. మల్కాజ్‌గిరిలో డబ్బులు ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. మోదీ నాయకత్వంలో దేశం ప్రశాంతంగా ఉందన్నారు. మోదీకి రాహుల్‌గాంధీ సరితూగుతారా? అని ప్రశ్నించారు.

# దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేసిన దార్శనికుడు నమో!

- మొదటి పేజి తరువాయి
మోదీ అంటే ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం. మోదీ అంటే ప్రపంచం మెచ్చిన నాయకత్వం అని అభివర్ణించారు. అందుకే మోదీని మేకర్ ఆఫ్ డెవలప్డ్ ఇండియా అని యావత్ ప్రపంచం ప్రశంసిస్తోందని కీర్తించారు.

**భారత్ సమర్థతను మోదీ ప్రపంచానికి చాటారు**
ప్రధాన మంత్రి అన్న యోజన, ఆవాస్ యోజన, ఉజ్వల్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో సంక్షేమానికే మోదీ కొత్త నిర్వచనం చెప్పారు. పదేళ్లలో దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేసిన దార్శనికనేత నరేంద్ర మోదీ.
ఒకపక్క సంక్షేమ పథకాలను అందిస్తూనే.....దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, గతి శక్తి, భారత్ మాల వంటి అభివృద్ధి కార్యక్రమాలు తెచ్చి సంపద సృష్టించారు. డీమానెటైజేషన్, జీఎస్టీ సంస్కరణలతో దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేశారు. సబ్ కా సాత్ %--% సబ్ కా వికాస్ %--% సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో దేశ ప్రజల్లో నమ్మకాన్ని నింపారు. మోదీ నేతృత్వంలో కోవిడ్ సంక్షోభాన్ని మన దేశం అధిగమించిన తీరు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. 100 దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చి దేశ సమర్థతను మోదీజీ ప్రపంచానికి చాటి చెప్పారు.

**అమెరికా, చైనాలకు ధీటుగా భారత్ ఆర్థిక వ్యవస్థ!**
ప్రపంచంలో 11 వ స్థానంలో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను 5 వ స్థానానికి తెచ్చిన సమర్థనేత నరేంద్ర మోదీ. రాబోయే 5 ఏళ్లలో అమెరికా, చైనాలతో పోటీ పడుతూ దీటైన ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని మార్చేందుకు ఆయన పనిచేస్తున్నారు. తమిళ భాష , సంస్కృతి, సంప్రదాయాలను ప్రధాని నరేంద్ర మోదీ ఎంతగానో గౌరవిస్తారు.
74 వ ఐరాస సర్వసభ్య సమావేశంలో ప్రధాని తమిళంలో మాట్లాడారు. తమిళ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కూడా కేటాయించింది. తమిళనాడు అభివృద్ధి కోసం సుమారుగా రూ.2.31 లక్షల కోట్ల నిధులు కేటాయించారు. రైల్వేస్, రోడ్లు, ఆయుష్మాన్ భారత్ , బీమా యోజన, పరిశ్రమలకు రాయితీలు, తాగు, సాగునీటి ప్రాజక్టులు,స్మార్ట్ సిటీస్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు కేంద్రప్రభుత్వం అమలు చేసింది.

**తమిళ ప్రజల పట్టుదల అంటే నాకు ఇష్టం!**
దేశంలోనే అపార అభివృద్ధికి అవకాశాలున్న నేల కోయంబత్తూరు. మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియాగా పేరొందిన కోయంబత్తూర్ రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. నేను ఐటీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కోయంబత్తూర్ వచ్చాను. అనేకమంది పారిశ్రామికవేత్తలను, తెలుగు వారిని కలిశాను. ఎన్నికల ప్రచారానికి తమిళనాడు రావడం మాత్రం ఇదే మొదటి సారి... ఇదొక డిఫరెంట్‌ఎక్స్పీరియన్స్. తమిళ ప్రజల పట్టుదల నాకు ఇష్టం. తమిళ ప్రజలు భాష, సంస్కృతి, సంప్రదాయాలను ఎంతగానో ప్రేమిస్తారు. తమిళ భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి పోరాడుతూనే ఉంటారు.
నేను ఇక్కడికి ఎందుకో వచ్చానో చెబుతాను... దానికంటే ముందు మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగుతాను. ప్రజలకి సేవ చెయ్యడానికి మీరు ఉద్యోగం వదులుకుంటారా? మీరు ఐఏఎస్, ఐపీఎస్ లేదా ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని ప్రజలకి సేవ చెయ్యడానికి ముందుకు వస్తారా? అలాంటిది చిన్న వయస్సులో ఐపీఎస్ వదులుకొని ప్రజలకు సేవ చేస్తానని ముందుకు వచ్చిన సింగం అన్నామలై.

**దమ్మున్న నాయకుడు అన్నామలైని గెలిపించండి!**
కర్ణాటకలో ఆయన సింగం ... ఐపీఎస్. తమిళనాడులో ఆయన టీపీఎస్. టీపీఎస్ అంటే తమిళ్ పీపుల్ సర్వీస్. నేను అన్నామలై ఫ్యాన్ ని, అన్నామలై నాకు మంచి మిత్రుడు. అన్నామలై ఒక దమ్మున్న నాయకుడు. కోయంబత్తూరు సర్వతోముఖాభివృద్ధికి అన్నామలైని గెలిపించుకోండి. అన్నామలై కాంట్రావర్సీ కామెంట్స్ చేశారు అని నేను కొన్ని ఆర్టికల్స్ చూశాను... ఆయన కాంట్రావర్సీ తో ఎదిగిన నాయకుడు కాదు... క్యాలిబర్ తో ఎదిగిన వ్యక్తి.
అన్నామలై కి ఒక విజన్ ఉంది, తమిళనాడు దశ, దిశా మార్చే మాస్టర్ ప్లాన్ అన్నామలై దగ్గర ఉంది. నా మిత్రుడు అన్నామలై తరపున ప్రచారం చెయ్యడానికి ఇక్కడికి వచ్చాను. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఐపీఎస్ సాధించారు. సామాన్యుడి బాధలు చూసి నాయకుడిగా మారాడు. ఎన్ మన్ , న్ మక్కల్ పాదయాత్ర ఒక చరిత్ర... అన్నామలై తమిళ ప్రజల మనస్సు గెలుచుకున్నారు.
అన్నామలైకి రైతు కష్టం తెలుసు, ఉద్యోగాలు లేక యువత పడుతున్న బాధలు తెలుసు, మహిళల సమస్యలు తెలుసు, పారిశ్రామిక వేత్తలు పడుతున్న ఇబ్బందులు తెలుసు. అన్నామలై మార్పు కోసం పోరాడుతున్నారు. ఈ ఎన్నికల్లో కోయంబత్తూరు ప్రజలు అన్నామలైని ఆశీర్వదించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

# చంద్రబాబు గెలిస్తే వాలంటీర్ల స్థానంలో మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయి

:వాలంటీర్ వ్యవస్థపై తమకు వ్యతిరేకత లేదని, తాము అధికారంలోకి వస్తే వాలంటీరు వ్యవస్థను కొనసాగిస్తామని, వాలంటీర్ల పారితోషికం రూ.10 వేలకు పెంచుతామని టీడీపీ అధినేత చంద్రబాబు చెబుతుండడంపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. వాలంటీర్లపై గతంలో విషం కక్కిన చంద్రబాబు, దత్తపుత్రుడు ఇప్పుడు ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ఏపీలో వాలంటీర్లు పెన్షన్లు ఇవ్వకుండా చేసింది చంద్రబాబేనని, చంద్రబాబు తన మనిషి నిమ్మగడ్డ ద్వారా ఫిర్యాదులు చేయించారని ఆరోపించారు. 2014లో ఎలాంటి మోసాలు చేశాడో, చంద్రబాబు ఇప్పుడు కూడా అలాంటి మోసాలే చేస్తున్నాడని, నాలుగు ఓట్ల కోసం బూటకపు హామీలు ఇస్తున్నారని సజ్జల మండిపడ్డారు. ఒకప్పుడు వాలంటీర్లపై ఆరోపణలు చేసిన చంద్రబాబు, ఇప్పుడు వారిని కొనసాగిస్తామని చెబుతున్నారని, ప్రజలు అంతా గమనిస్తూనే ఉన్నారని అన్నారు. చంద్రబాబు గనుక గెలిస్తే వాలంటీర్ల స్థానంలో మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని సజ్జల స్పష్టం చేశారు. జన్మభూమి కమిటీలు చెప్పినవారికే పథకాలు ఇస్తారని తెలిపారు.

# యూపీ ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా అఖిలేశ్ యాదవ్ కూతురు

- **మైన్ పురీ నుంచి పోటీ చేస్తున్న అఖిలేశ్ భార్య డింపుల్ యాదవ్**
- **తల్లికి మద్దతుగా ప్రచారం చేస్తున్న కూతురు అదితీ యాదవ్**
- **అదితిని చూసేందుకు ఉత్సాహం చూపుతున్న ప్రజలు**

దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల హడావుడి నెలకొంది. యావత్ దేశం ఎన్నికల మూడ్ లోకి వెళ్లిపోయింది. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారంలో మునిగిపోయాయి. మరోవైపు యూపీ రాజకీయ యోధుడు, దివంగత ములాయం సింగ్ యాదవ్ కుటుంబంలోని మూడో తరం ఎన్నికల ప్రచారంలోకి దిగింది. మాజీ సీఎం, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్ మైన్ పురీ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమెకు మద్దతుగా వారి కూతురు అదితీ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. పదునైన ప్రసంగాలు చేస్తూ అదితి ఓటర్లను ఆకట్టుకుంటోంది. ఆమెను చూసేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు. అదితి లండన్ లో చదువుకుంటున్నారు. సెలవుల కోసం ఇంటికి వచ్చిన ఆమె... తల్లి కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. ములాయం సింగ్ మరణానంతరం మైన్ పురీ స్థానం నుంచి పోటీ చేసి డింపుల్ విజయం సాధించారు. ప్రస్తుతం మైన్ పురీ ఎంపీగా ఆమె ఉన్నారు. ఈసారి ఎన్నికలు ఆమెకు అంత సులభం కాదని విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో, ఆమె బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు.



## కాంగ్రెస్ గెలిస్తే మతకల్లోలాలు, కర్ఫ్యూలే ఉంటాయి

- మొదటి పేజి తరువాయి
ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్లు... ఇలా అందరినీ బెదిరించి ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. గురువారం ఆయన సికింద్రాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ నుంచి ఢిల్లీకి వందల కోట్ల రూపాయలు పంపిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అన్నారు. అలాంటి కాంగ్రెస్ తెలంగాణలో తెచ్చిన మార్పు ఇదేనా? అని నిలదీశారు.ఇండియా కూటమిలో ఐకమత్యం లేదన్నారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే మూడు నెలలకు ఓ ప్రధానమంత్రి మారడం ఖాయమని ఎద్దేవా చేశారు. కలగూర గంపతో కూడిన పార్టీలు అధికారంలోకి వస్తే దేశ ఆర్థిక వ్యవస్థ, దేశ భవిష్యత్తు దెబ్బతింటాయని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మరోసారి మోదీ నాయకత్వంలో బీజేపీ గెలవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయో చెప్పాలన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే మరోసారి కుటుంబ పాలన వస్తుందన్నారు.

## తెలంగాణ ప్రగతిలో మహాత్మా ఫూలే స్ఫూర్తి ఇమిడి ఉంది

తెలంగాణ బహుజన కులాలు అన్ని రంగాల్లో సమానత్వం సాధించేలా కృషి చేయడమే మహాత్మా జ్యోతిరావు ఫూలేకి అర్పించే ఘనమైన నివాళి అని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. నేడు (గురువారం) బహుజన బాంధవుడు ఫూలే 198వ జయంతి సందర్భంగా ఫేస్‌బుక్ వేదికగా ఆయన స్పందించారు. ఆ మహనీయుడి త్యాగాలను, దేశానికి ఆయన అందించిన సమ సమాజ కార్యాచరణను కేసీఆర్ స్మరించుకున్నారు. సబ్బండ వర్గాల కోసం తమ ప్రభుత్వంలో 10 ఏళ్లపాటు వివిధ కార్యక్రమాలను అమలు చేశామని, తత్ఫలితంగా సామాజిక ప్రగతి కార్యాచరణ జరిగిందని గుర్తుచేసుకున్నారు. తమ పదేళ్ల పాలనాకాలంలో అమలైన పథకాలు, కార్యాచరణ, బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని పెంచిందని, అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. అదే స్ఫూర్తి కార్యాచరణ మున్ముందు కూడా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్టు కేసీఆర్ చెప్పారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో, వెనకబడిన సమాజంగా తెలంగాణను చూశారని, ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం నూతన రాష్ట్రంలో ప్రగతి పథంలో ముందడుగు వేసిందని కేసీఆర్ అన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా ఫూలే స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

## సీఎం రేవంత్ రెడ్డి బాగా పని చేస్తున్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు కితాబునిచ్చారు. ఆయన బాగా పని చేస్తున్నారన్నట్లు చెప్పారు. గురువారం ఏబీఎన్ ఛానల్‌తో మాట్లాడుతూ... తాను సీఎంకు మద్దతుగా ఉండటం కొందరికి నచ్చడం లేదన్నారు. కానీ ఆయన బాగా పని చేస్తున్నాడు కాబట్టే మద్దతును ఇస్తున్నానని తెలిపారు. తనకు పార్టీ అధిష్ఠానం ఖమ్మం లోక్ సభ టిక్కెట్ ఇస్తే తన కోసం పని చేస్తానని రేవంత్ రెడ్డి చెబుతున్నారని పేర్కొన్నారు.తనది కాంగ్రెస్ పార్టీ రక్తమని, ఖమ్మం ఎంపీ టికెట్ కోసం కాంగ్రెస్ అధిష్ఠానాన్ని అడిగినట్లు చెప్పారు. తనకు టికెట్ ఇవ్వకపోయినా తాను తిరుగుబాటు చేయబోనన్నారు. 2019లో ఖమ్మం నుంచి పోటీకి ప్రయత్నించినట్లు చెప్పారు. ఖమ్మం నుంచి పోటీ చేయడం కోసం అక్కడ గ్రౌండ్ వర్క్ కూడా చేసినట్లు చెప్పారు. తనకు ఖమ్మం టిక్కెట్ ఇస్తే గెలిచినట్లేనని ధీమా వ్యక్తం చేశారు.ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తనను ఖమ్మంలో పోటీ చేయమని మొదట చెప్పి... ఇప్పుడు తన భార్యకు టిక్కెట్ కావాలని అడుగుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అధిష్ఠానం ఎవరికి టిక్కెట్ ఇస్తే వారికి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

### తెలంగాణలో త్వరలోనే ఇందిరమ్మ కమిటీలు..

## అన్ని పథకాలు ఈ కమిటీల ద్వారానే..!

- మొదటి పేజి తరువాయి
కమిటీలో ఐదుగురు సభ్యులు ఉంటారు. కమిటీలోని ఒక్కో సభ్యుడికి నెలకు రూ. 6 వేల గౌరవ వేతనం ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 80 వేల మందిని కమిటీల సభ్యుడిగా నియమించబోతున్నారు. ఏపీలో టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్ల మాదిరి తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలు పని చేస్తాయి. ఈ కమిటీలను కాంగ్రెస్ కేడర్ తో ఏర్పాటు చేయనున్నారు.

## మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్

ఏపీ సీఎం జగన్ పై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. జాబు కావాలంటే బాబు రావాలని చంద్రబాబు గతంలో మోసం చేశారని... ఇప్పుడు జాబు రావాలంటే జగన్ కావాలని జగన్ రెడ్డి ఘరానా మోసానికి తెర లేపారని దుయ్యబట్టారు. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 23 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని గద్దెనెక్కిన వీరు ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, జంబో డీఎస్సీ, ఎపీపీఎస్సీ నుంచి వరుస నోటిఫికేషన్లు ఇ స్తామని చెప్పి, నిరుద్యోగులను నమ్మించి నిండా ముంచారని దుయ్యబట్టారు. మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ అవసరాల కోసం వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి 2 లక్షల ఉద్యోగాలను ఇచ్చామని చెప్పుకోవడం తప్ప... గౌరవంగా చెప్పుకునే ఒక్క ఉద్యోగాన్నైనా భర్తీ చేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికే వివిధ శాఖల పరిధిలో 2.25 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని... ఇది జగన్ మార్క్ పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.

# దివ్యాంగులకు అండగా ఉంటా మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

- చిట్కుల్లోని క్యాంప్ ఆఫీసులో
- నీలం మధు ను కలిసిన వికలాంగుల నేతలు





**సికె న్యూస్ పటాన్చెరు నియోజకవర్గం/**పటాన్చెరు నియోజకవర్గంలోని చిట్కుల్ లో దివ్యాంగులకు అండగా ఉండి, వారి న్యాయమైన హక్కుల కోసం తనవంతుగా పోరాడుతానని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీస్ లో బుధవారం తెలంగాణ వికలాంగుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మడపర్తి రవికుమార్, ఇస్నాపూర్ గ్రామస్తులతో నీలం మధును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... వికలాంగుల తరపున నీలం మధుకు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. వికలాంగుల న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్నామని, తమకు సహకరించాలని రవికుమార్ కోరారు. ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా నీలం మధు వారికి హామీ ఇచ్చారు. రవికుమార్ వెంట ఇస్నాపూర్ యువచైతన్య దివ్యాంగుల సంఘం అధ్యక్షులు కంచి గారి మహేష్ కుమార్, సభ్యులు బజార్ సంపత్ కుమార్, సాయికుమార్, సాయిలు, సత్యనారాయణ రెడ్డి, పరిపూర్ణ, అంబు భాయ్, కిషోర్ తదితరులు ఉన్నారు.

# కోటి గోటి తలంబ్రాలు సమర్పించిన బెంగళూరుకు చెందిన భక్తులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి బెంగళూరుకు చెందిన భక్తులు కోటి గోటి తలంబ్రాలు సమర్పించారు. కోరుకొండ కు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో వీరు గత నాలుగు సంవత్సరాల నుంచి సీతారాముల కళ్యాణనికి గోటి కోటి తలంబ్రాలు సమర్పిస్తున్నారు.
శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పా రావు సీతారాముల కోసం ప్రత్యేకంగా వరి పంట వేసి పండిన వడ్లను వివిధ ప్రాంతాలకు పంపించి భక్తుల చేత వడ్లను గోటితో వలపించి సీతారాముల కల్యాణా నికి అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో బెంగుళూరుకు చెందిన భక్తులకు కళ్యాణ అప్పారావు వడ్లను పంపించగా వారు భక్తిశ్రద్ధలతో కోటి గోటి తలంబ్రాలు తయారుచేసి ఈరోజు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధికి చేరుకొని కోటి గోటి తలంబ్రాలను సమర్పించారు.

# 'అల్లాహ్' ఆశీర్వాదముకై 'ఈద్గా నమాజ్' లో పాల్గొన్న విజయ్ గాంధీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**బూర్గంపహాడ్ మండలం,మేజర్ గ్రామ పంచాయతీ మొరంపల్లి బంజర పరిధిలోని జింకలగూడెం గ్రామ మసీదు కమిటీ మరియు ముస్లిం సోదరుల ఆత్మీయ ఆహ్వానము మేరకు...రంజాన్ పర్వదినం సందర్భంగా అల్లాహ్ ఆశీర్వాదముకై ఈద్గా నమాజ్ లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ.
ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మతపెద్దలు- మైనారిటీ నాయకులు-స్థానిక ప్రజా ప్రతినిధులు- మీడియా మిత్రులు- నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నీ భారీ మెజారిటీతో గెలిపించుకుందాం.





- మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 11,**మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం కోసం భద్రాచలం లో మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి ప్రచార జోరును కొనసాగిస్తు ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ దేశ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ అని రాహుల్ గాంధీ జూడో యాత్ర ద్వారా ప్రజలతో మమేక మై దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రహించి, వారి సమస్యలు తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజా శ్రేయస్సుకు ఉపయోగకరంగా రూపొందించడం జరిగిందని మేని ఫెస్టోలో దేశ ప్రజలందరికీ ఐదు న్యాయాల తో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, భద్రాచల నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక హామీలను రూపొందించారు.
కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే దాన్ని నెరవేరస్తుందని, దానికి నిదర్శనంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఇచ్చిన 6 గ్యారంటీల ను అమలు పరచి సుస్థిర పాలనతో ముందుకు సాగుతున్నటువంటి రేవంత్ రెడ్డి సారథి లో కొనసాగుతున్న ప్రభుత్వమే ఉదాహరణ అని....
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ ని హస్తం గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి భద్రాచలం నియోజకవర్గం సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.
ఎన్నికల ప్రచారంలో పట్న ఎస్సీ సెల్ అధ్యక్షులు రాసముల్ల రాము, అన్నెం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**రంజాన్ పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల మైనార్టీ పరిశీలకులు మహమూద్ ఖాన్ ముస్లిం మత పెద్దలతో కలిసి బూర్గంపాహాడ్ మండలం సారపాక లో ఉన్న ఈద్గా లో ఈద్- ఉల్- ఫితర్ నమాజును పాటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పరమత సహనాన్ని, మతసామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటే పవిత్రమైన పండుగ రంజాన్ అని ఈద్గా లో సుమారు 2000 మంది ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ నమాజును భక్తి శ్రద్ధలతో పాటించడం జరిగిందన్నారు. అనంతరం ఒకరిని ఒకరు కలుసుకుంటూ శుభాకాంక్షలు తెలియ చేసుకోవడం జరిగిందన్నారు ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమం లో మౌలానా సాదిక్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, ఎక్స్ ఎంపీపీ షేక్ సైదులు, మండలం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మీరా, ఎస్ ఎన్ కే టి ట్రాన్స్పోర్ట్ షేక్ సుభాని, ఎక్స్ప్రెస్ ట్రాన్స్పోర్ట్ కాజా, మహబూబ్ ఖాన్, సయ్యద్ జలాల్, సయ్యద్ వలి, మహమ్మద్ ఖాసిం, సయ్యద్ కరీం, సయ్యద్ అహ్మద్, గౌస్, అబ్దుల్ రజాక్ భాష, అక్బర్ ముస్లిం పెద్దలు మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద ముస్లింసోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న కూనంనేని.



- విశ్వమానవ సోదరభావాన్ని చాటేదే రంజాన్.
- దాతృత్వం, క్రమశిక్షణ, ధార్మికచింతనల కలయిక 'పవిత్ర రంజాన్'
- పేద వాడి ఆకలిని గుర్తించేందుకే ఫిత్రా, జకార్తా
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),**రాజు, రైతు, ధనిక, పేద, జాతి, వర్గ బేధాలు లేకుండా అందరూ ఒకరికొకరు భుజానికి భుజం, పాదానికి పాదం కలిపి నిలబడి విశ్వమానవ సోదర భావాన్ని చాటుతూ సమాజ హితాన్ని కోరుకునేదే ఇస్లాం మతమని, అంటరానితనం లేనిదే ఇస్లాం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా గురువారం బోడగుట్ట, రామవరం, రుద్రం పూర్ ఏరియాలోని ఈద్గాల వద్దకు చేరుకొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దాతృత్వం, క్రమశిక్షణ, ధార్మిక చింతనల కలయికే పవిత్ర రంజాన్ మాసమని, ఈ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, తన సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైందన్నారు. పండుగలు, ఉత్సవాలు మతసామరస్యంతో పాటు ప్రజల్లో ఐఖ్యతను పెంపొందిస్తాయని, భిన్నత్వంలో ఏకత్వం సాధించేందుకు ముస్లీం కుటుంబాలు అన్ని ప్రజలను పండుగలో భాగస్వామ్యం చేయడం అభినందనీ యమన్నారు. పేద ముస్లీంలు కూడా పండుగను ఆనందంగా జరుపుకు నేందుకు తమవంతు సహాయ, సహకారాలు అందించేందుకు ముందుకురావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, ముస్లిం మాత పెద్దలు నయీమ్ ఖురేషి, అబిద్ హుస్సేన్, ఇస్మాయిల్ యూసఫ్, గౌస్, అన్వర్, అమీర ఖురేషి, క్యుమర్, ఇర్ఫాన్, యాకూబ్ పాషా, అజీజ్, బషీర్, షమీ, జడ్పి ఇంచార్జి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో ఘనంగా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 12.**వలిగొండ మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ. జ్యోతిరావు పూలే గొప్ప సాంఘిక విప్లవకారుడని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్ బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ అసెంబ్లీ అధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్. బొడిగె సుదర్శన్ వేముల నరేందర్ కొత్త వెంకటేశం . బోగారం దాసు.ఎడవెల్లి చందు సారయ్య ప్రశాంత్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఉపరితల గని వలన ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎండి దృష్టికి తీసుకువెళ్ళిన రామగిరి ఎంపీపీ, రాజాపూర్ గ్రామ రైతులు, ప్రజలు





**సి.కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) ఏప్రిల్ 11:**
%=+%3 ఏరియా సింగరేణి ఉపరితలగని %శీఎజూ%2 వలన రాజాపూర్ గ్రామం ఎదుర్కొంటున్న ఇబ్బందులను సింగరేణి సీఎండి బలరాం దృష్టి కి తీసుకువెళ్ళినట్టు రాజాపూర్ గ్రామ రైతులు ,గ్రామ పెద్దలు పేర్కొన్నారు. తమ గ్రామానికి ఉపరితల గని కూతవేటు దూరంలో ఉన్నదని తమ గ్రామం ఉపరితల గని లో నిర్వహించే బ్లాస్టింగుల వలన దుమ్ము,ధూళి ఇళ్ళలోకి చేరి అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నదని గ్రామస్థులు సీఎండీ బలరాం కు తెలియజేసారు.గ్రామం లో ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని అలాగే గ్రామం లో గ్రామం నీటి కాలుష్యం, గాలి కాలుష్యం జరగడమే కాకుండా సింగరేణి సంస్థ లో ఉపయోగించే భారీ వాహనాల శబ్దాలతో గ్రామ ప్రజలు నిద్రలేని రాత్రులు గడపాల్సిన దుస్థితి నెలకొన్నదని సీఎండికి విన్నవించుకొన్నారు. ఐటీ మరియు పరిశ్రమల శాఖమంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టి కి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీసుకువెళ్ళగా సీఎండిని కలిసి నేరుగా తమ ఇబ్బందులను చెప్పేందుకు అవకాశం కల్పించారన్నారు.ఇదిలా ఉండగా గ్రామం ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని ఇది చాలదన్నట్లు సింగరేణి సంస్థ మరోమారు 88.20 ఎకరాల భూసేకరణకై నోటిఫికేషన్ జారీచేసిందని దాని వలన గ్రామం భవిష్యత్తు లో పెను ప్రమాదానికి లోనుకానున్నదని భావించి రైతులు గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నారని తెలిపారు.ఒకవేళ భూసేకరణ అనివార్యమైన పక్షంలో తమ భూములతో పాటుగా తమ గ్రామం లోని గృహాలను సైతం పూర్తి స్థాయిలో సేకరించి తమకు పునరావాసం కల్పించాలన్నారు.తమ సమస్యలను నేరుగా విన్న సీఎండీ బలరాం స్పందిస్తూ తాను సింగరేణి జీఎం మరియు ఇతర సింగరేణి ఎస్టేట్ అధికారులతో కలిసి రాజాపూర్ గ్రామం గురించి చర్చిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో రామగిరి ఎంపిపీ ఆరెళ్ళి దేవక్క కొమరయ్య గౌడ్,పౌరసమాచార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగం రాజయ్య నాయకులు పుల్లేల కొమురయ్య,కలవేన శ్రీకాంత్, పుల్లెల సతీష్, మాటేటిరవి,పాశం కొమురయ్య,ఛోటేమియా,నూనేటి రమేష్, కన్నూరి లింగయ్య,పర్వతాలు, కాశెట్టి తిరుపతి, నూనేటి లింగయ్య,కాదాసి రమేశ్,రైతులు ఉగ్గె రాజబాబు,పుల్లెల సదానందం పాల్గొన్నారు.

# రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజక వర్గ ముస్లిం సోదరులకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కొల్లాపూర్ లోని ఖాదర్ పాషా ఈద్గాలో రంజాన్ సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, అల్లా దయతో కొల్లాపూర్ నియోజక వర్గం మరియు ప్రజాలంతా సుఖసంతోషాలతో ఉండాలని అకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నారు. సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో సర్వమత సామరస్యంతో ఉందనీ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# పివి కాలనీలో భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ వేడుకలు.

- ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,**నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి 30వ రోజు నెలపొడుపు చూసిన మరుసటి రోజు ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలను పీ వి కాలనీలో ముస్లిం సోదరులు కూనవరం వాటర్ ట్యాంక్ వద్ద ఈద్గాలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు, మసీదు మత ప్రబోధకులు హాఫీజ్ సాబ్ ఇస్మాయిల్ ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేకత ఆధ్యాత్మికత మరియు దేశభక్తి పరమత సహనం, ఐక్యత, సామాజిక సేవ లాంటి చక్కని అంశాలను ముస్లిం సోదరులకు అర్థమయ్యేలా వివరించారు, నిరుపేద ఆకలి గుర్తించి వారికి సహాయపడే విధంగా చెల్లించే ఫిత్రా (దానం) ప్రత్యేకతను ముస్లిం సోదరుల బాధ్యతలను ఆయన తమ ప్రవచనంలో గుర్తు చేశారు , ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ముస్లింలు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపు కున్నారు, బొంబాయి కాలనీ ఖబరస్థాన్ సందర్శించి అమరులను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, రంజాన్ ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా మసీదు కమిటీ చక్కని ఏర్పాట్లు చేశారు,రంజాన్ పండుగను పురస్కరించుకుని పివి కాలనీలో ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి అత్తరు, సెంటు వాసనలతో, ప్రత్యేక వంటకం ఖీర్ సేమ్యా , బిర్యాని రుచులను బంధు మిత్రులతో ఆస్వాదిస్తూ పండుగ జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో సదర్ ఎండి హబీబ్ ,షేక్ అబ్దుల్ రవూఫ్, ఇస్మాయిల్ ,సలీం, నూర్ అహ్మద్, పర్వేజ్ ,హుస్సేన్ ఖాన్ ఫెరోజ్, అఫ్జల్, రహీం, మోహినుద్దీన్, అమీనుద్దీన్, ఇమ్రాన్, గయాసుద్దీన్, కలీం ,ఖాజా, మోయిన్ కమిటీ సభ్యులు మత పెద్దలు, ముస్లిం యూత్ సభ్యులు పాల్గొన్నారు

# అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ మెంబర్ యరగాని నాగన్న గౌడ్
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయ్ నాయుడు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 11:** భారత సామాజిక విప్లవోద్యమ నేత పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ మెంబర్ యరగాని నాగన్న గౌడ్ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

గురువారం హుజూర్ నగర్ లో జరిగిన జ్యోతి రావు పూలే 197 వ జయంతి కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ భారతదేశంలో తొలి సంస్కరణ ఉద్యమ నాయకుడు బాల్య వివాహాలకు,మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపించారని అణగారిన వర్గాల విముక్తి కోసం జీవితకాలం మడమ తిప్పని పోరాటం చేసిన దీశాలి పూలే అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంతటి మహనీయుడే పూలేను తన గురువుగా ప్రకటించుకున్నారని వారు గుర్తు చేశారు

అట్టడుగు వర్గాల కుటుంబాల చెందిన పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్న మహొన్నత ఆశయంతో ముందుకెళ్లి అనేక అవమానాలు ఎదురైనప్పటికీ మొక్కవోని దీక్షతో ముందుకు సాగి బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు చేయడం సమిచితంగా ఉంటుందని రానున్న నవంబర్ 28న జ్యోతిరావు పూలే వర్ధంతి నాటికి అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, హుజూర్నగర్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడపు దీప, హుజూర్నగర్ మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, హుజూర్నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, సాయి కార్యదర్శి శెట్టి శ్రీనివాస్, 21వ వార్డు ఇంచార్జ్ కర్నే కృష్ణ, కొట్టు శేఖర్, కొండ లింగారావు, పుప్పాల రవికుమార్, బీసీ సంక్షేమ సంఘంయూత్ నాయకులు శీలం వెంకీ, రాజశేఖర్, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి ఘనంగా నివాళులు



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 12.**వలిగొండ మండల కేంద్రంలోని బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి పురస్కరించుకొని ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే మహారాష్ట్రలోని పూనే సత్తార్ జిల్లాలు 1827 ఏప్రిల్ 11న జన్మించారు అప్పుడున్న పరిస్థితులలో మహాత్మ జ్యోతిబాపూలే చదువుపై ఎంతో మక్కువ పెంచుకొని తన తండ్రిని ఒప్పించి చదువుకొని. ఎన్నో ఉద్యోగ బుద్ధులు నేర్చుకొని పూలే చురుకైన వ్యక్తిగా ఉన్నారు అదే సందర్భంలో తన స్నేహితుని పెళ్లికి వెళ్ళినప్పుడు అంటరాని వాడు బ్రాహ్మణుల పెళ్ళికి వస్తాడా అని పూలేను గెంటివేశారు. ఎంతో చెల్లించి పోయిన పూలే ఈ దేశంలో అంటరానితనం కుల వ్యవస్థని రూపుమాపడం కోసం ఉద్యమం చేశాడు హక్కులు సాధించి పెట్టిన పూలే మహారాష్ట్రలో చదువు కోసం సొంతంగా పాఠశాలలు నెలకొల్పి పేదలందరికీ చదవనందించిన మహా వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్ర,మాల మహానాడు జిల్లా నాయకులు రాపుల్ పవన్ కుమార్, కందుల అంజయ్య, పోలపాక బిక్షపతి, పోలేపాక సతీష్, శంకర్, లింగస్వామి, విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు బత్తిని బిక్షపతి, కవిడే రామ్, నాగరాజ్,సాంబ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దాం



**మహాత్మ జ్యోతిరావు పూలే 197 వా జయంతి ఘనంగా**

**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మా హాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మండల కార్యదర్శి భానోత్ ధర్మ,డివిజన్ నాయకులు ఏదులాపురం గోపాలరావు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుగు రామకృష్ణ లు కోరారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాకమునుపే మహారాష్ట్రలో బ్రాహ్మణ మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పూలే కృషి చేశారని కొనియాడారు. నిమ్న వర్గాలకి చదువు నేర్పేందుకు స్వయంగా పాఠశాల ఏర్పాటు చేసే విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దారని అన్నారు.పూలే తన భార్య అయిన సావిత్రిబాయికి చదువు నేర్పి దళిత మహిళలకు పాఠశాలలను ఏర్పాటు చేసి దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలిని అందించిన గొప్పవాడని కీర్తించారు. సమాజంలో ఉన్న కుల అంతరాలకు వ్యతిరేకంగా సత్యశోధకు సమాజాన్ని ఏర్పాటు చేసి జీవితాంతం కుల మతాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు ప్రభాకర్, సొంతవరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

- ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు
- జూలూరుపాడు సొసైటీచైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ హాతిరామ్ నాయక్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వై రా నియోజవర్గం జూలూరుపాడు మండల కేంద్రమునందు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, అతను అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధరణకు కృషి చేశాడు, సంఘ సంస్కర్త , మనమంతా దేవుని సంతానం, దేవుని దృష్టిలో మనమందరం సమానం, బెధ భావాలు మనం సృష్టించుకున్నవె, పూలే గారు 11/ 04 /1827 లో %న్ఫ్రుఅ% లో జన్మించారు, సావిత్రిబాయి పూలే ని వివాహం చేసుకున్నారు, పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాలు ,ప్రజలు కూడా చేరవచ్చు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు, పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను పూణేలో ప్రారంభించాడు, అతడు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు ఇంతటి మహొన్నత వ్యక్తికి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మరియు జూలూరుపాడు మండల సొసైటీ( %ూాజూ%) చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి , వెంగన్నపాలెం లి%వీూజ% దుద్దుకురి మధుసూదన్ రావు ధరావత్ రాంబాబు నర్వనేని పుల్లారావు ఎల్లంకి చిన్న నాగేశ్వరావు , పుల్లయ్య ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు పోతురాజు నాగరాజ్ గారు, మాచినేని సత్యం రామ్ శెట్టి నాగేశ్వరావు మద్రి నరసింహారావు సిరిపురపు కృష్ణయ్య , లక్ష్మీనారాయణ వెంకటేశ్వర్లు, మిరియాల కిరణ్ కుమార్, మాదుగుల నాగరాజ్ గోలి సిలవరాజు గారు, లక్ష్మీ జ్యోతి సుమలత గారు, కాకటి నాగేష్ వేల్పుల రమేష్, పనితి వెంకటేశ్వర్లు, మైపు శ్రీను, సర్వయ్య తదితరులు పాల్గొనడం జరిగింది



# సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 198 వ జయంతి వేడుకల్లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని, మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని ఆయన చేసిన సేవలను మంత్రి కొనియాడారు. పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం వినూత్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని మంత్రి జూపల్లి వెల్లడించారు ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విద్యుత్ సౌధ దగ్గర జ్యోతి రావు పూలే జయంతి ఉత్సవాలు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 11:**హుజూర్ నగర్ లోని విద్యుత్ సౌదాలో జ్యోతి రావు పూలే 197 వ జయంతి వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట డిఇ అమర బోయిన శ్రీనివాస్ హుజూర్నగర్ డిఈ వెంకట కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ

భారతదేశంలో తొలి సంస్కరణ ఉద్యమ నాయకుడు బాల్య వివాహాలకు,మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపించారని అణగారిన వర్గాల విముక్తి కోసం జీవితకాలం మడమ తిప్పని పోరాటం చేసిన దీశాలి పూలే అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంతటి మహనీయుడే పూలేను తన గురువుగా ప్రకటించుకున్నారని వారు గుర్తు చేశారు

అట్టడుగు వర్గాల కుటుంబాల చెందిన పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్న మహొన్నత ఆశయంతో ముందుకెళ్లి అనేక అవమానాలు ఎదురైనప్పటికీ మొక్కవోని దీక్షతో ముందుకు సాగి బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే ఆ రోజులని కులమతాలను వ్యతిరేకించిన మహానుభావుడు విగ్రహ ఆరాధన కూడా సమర్థించలేదుఈ కార్యక్రమంలో కరెంటు డిపార్ట్మెంట్ జే ఏ ఓకోటేశ్వరరావు యూనియన్ నాయకులు పోతురాజు రమేష్ బాబు జగదీష్ వీరబాబు కృష్ణయ్య అంజయ్య రమేష్ వెంకటాద్రి శ్రీను సత్యనారాయణ శంకరాచారి జనార్ధన చారి షణ్ముఖ చారి బ్రహ్మాచారి వీరభద్రం సైదులు బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు చేపు చేపూరి నరసింహ చారి శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పార్లమెంటు బిజెపి అభ్యర్థి శానం పూడి సైదిరెడ్డి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 11**రంజాన్ పర్వదినాన్ని సందర్భంగా చింతలపాలెం మండలం కిష్టాపురం గ్రామంలో ముస్లిం మిత్రుడి కుటుంబంతో రంజాన్ వేడుకలలో నల్లగొండ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి శా సైదిరెడ్డి పాల్గొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దశ దినకర్మలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులులేళ్ల వెంకటరెడ్డి



సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాదావత్ హాథిరాం నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడులో చను మోలు సుబ్బారావు ( రిటైర్డ్- సీఐ )గార్ల కుమారుడు విఖ్యాత్ ( విక్కీ) గార్ల దిశ దినాకర్మలకు హాజరై ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మరియు జూలూరుపాడు మండల సొసైటీ %ూాజూ% చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి వెంగన్నపాలెం లి%వీూజ% దుద్దుకురి మధుసూదన్ రావు ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు పోతురాజు నాగరాజ్ ఎల్లంకి పుల్లయ్య దుద్దుకూరి నరసింహారావు ఎల్లంకి చిన్న నాగేశ్వరావు మాచినేని సత్యం పనితీ వెంకటేశ్వర్లు మైపూ శ్రీను మర్రి నరసింహారావు మిరియాల కిరణ్ కుమార్, గోలి సర్వ రాజు జ్యోతి సుమలత గారు భోగ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి



సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మరియు జూలూరుపాడు మండల సొసైటీ( %ూాజూ%) చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి మరియు వెంగన్నపాలెం లి%వీూజ% దుద్దుకురి మధుసూదన్ రావు ధరావత్ రాంబాబు ఎల్లంకి చిన్న నాగేశ్వరావు నర్వనేని పుల్లారావు ఎల్లంకి పుల్లయ్య మాచినేని సత్యం , సిరపురప్ప కృష్ణయ్య ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు గారు, పోతురాజు నాగరాజ్ రామ్ శెట్టి రాంబాబు మిరియాల కిరణ్ కుమార్, మర్రి నరసింహారావు కాకటి నాగేష్ పనితి వెంకటేశ్వర్లు గారు, మైపూ శీను , గోలి సిలవరాజు గారు, లక్ష్మీ జ్యోతి సుమలత రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు.

## కామ్రేడ్ బి ఎస్ రామయ్య భవన్లో జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,
చర్ల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం లో పొడుపు గంటి సమ్మక్క అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను అమలు చేయాలి. అని అంటే యువతీ యువకులు అధికంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికంగా చదువుకున్నప్పుడు మాత్రమే ఆయన ఆశయాలను సాధించిన వాళ్లు అవుతామని ముఖ్యంగా ఇప్పుడు జరుగుతున్న రాష్ట్రంలో గాని కేంద్రంలో గాని జరుగుతున్న పరిణామాలను చూసినప్పుడు అధికంగా పైన చెప్పిన వర్గాలకు సరైన విద్య అవకాశాలు లేక చదువుకున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుపేద ప్రజలకు వైద్యం అందక అనేక అవస్థలు పడుతున్న ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వాలకు గాని కేంద్ర ప్రభుత్వాలకు గాని ఏమీ పట్టనట్లుగా వాళ్ల పరిపాలన ఉందని ముఖ్యంగా యువతీ యువకులు మార్పును కోరుకోవాలని ఆ విధంగా మార్పు కోసం ఎప్పుడైతే యువకులు పోరాటాలు చేస్తారో అప్పుడు మాత్రమే జ్యోతిరావు పూలే కన్నా ఆశయాలను సాధిస్తామని అన్నారు స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటిన నేటికీ ఆనాడు రాసి. నటువంటి రాజ్యాంగాన్ని స్వార్థ రాజకీయాల తోటి అట్టడుగు ప్రజలను ఇంకా అనగదొక్కాలని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలి అని ఇంకింత దిగజారుడు తనానికి నిదర్శనం అని ఇప్పటికైనా మేధావులు గుర్తించి రాజ్యాంగాన్ని కాపాడుకునే విధంగా రాజకీయాలు చేయాలని అన్నారు రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచనను ఇకనైనా విరమించుకోవాలని సిపిఎం పార్టీ చర్ల మండలం కార్యదర్శి మచ్చా రామారావు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు పామర్రు బాలాజీ తాటి నాగమణి హరినాగ వర్మ నరసింహ వరదల వరలక్ష్మి పాల్గొన్నారు

# సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే.

- 197వ ఘనంగా జయంతి వేడుక..
- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి అధ్యక్షత ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియార్ వహించగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ... సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే అని,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని,అంటరానితనాన్ని రూపు మాపడం కోసం కృషిచేసిన సంఘసంస్కర్త అని, మహిళా విద్య అభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రదాత అని, సామాజిక అసమానతలు తొలగించిన కాంతిరేఖ దీన జనుల జీవితాల్లో వెలుగు రేఖ మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.పూలే సేవలు ఈ సమాజంలో చిరస్మరణీయం, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు అన్నారు.అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్, ఈటె రాజేశ్వరరావు, భీమపాక పెదరాజు, అరికెళ్ల తిరుపతిరావు, జయశంకర్ రావు, చాట్ల రవికుమార్, మామిడి పుల్లారావు, మదర్ తెరిసా ట్రస్ట్ నిర్వాహకులు కొప్పుల మురళి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఉపేందర్,ఇసంపల్లి ముత్యం, న్యాయవాది ఆవులూరు సత్యనారాయణ, న్యాయవాది పేరాల నాగరాజు, న్యాయవాద విద్యార్థి పర్సంది అనిల్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ, వల్లే పోగు రాంబాబు, బేడ బుడగ జంగం నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు ,దళిత ఉద్యమ నాయకులు గద్దల బాబురావు, పూస శ్రీనివాస్,గాడిద రాఘవులు, ధర్మ సమాజ్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మోదుగ ప్రకాష్, పట్టణ అధ్యక్షులు వేల్పుల వెంకన్న, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల నాగమణి, అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, మాదిగ దండోరా జిల్లా మహిళ అధ్యక్షురాలు వెంకట నరసమ్మ, కొక్కెరపాటి , బాసిపోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలి.

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి. మురళీ మోహన్ పిలుపు.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆధునిక వైతాళికుడు, స్త్రీ జనోద్ధారణ,సామాజిక న్యాయం, విద్య ఆవశ్యకతను నొక్కి వక్కాణించిన తత్వవేత్త జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమం స్థానిక బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం డివిజన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ వీ రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు.
ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్ మాట్లాడుతూ యుగయుగాలుగా సమాజంలో ఉన్న చీకటిని పారదోలడానికి విద్య ఒకటే సరైన మార్గమని, విద్యార్థులు ఆత్మగౌరవం కోసం ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, మహనీయుల త్యాగాలను స్మరించు కోవాలని, విద్యార్థులు విద్యావకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని, నారాయణ, చైతన్య విద్యార్థులతో పోటీపడాలని, సాంకేతిక విద్యను అభ్యసించాలని, జాతీయ నాయకుల జీవితాలను చదవాలని ఆకాంక్షించారు. జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, దుమ్ముగూడెం అధ్యక్షులు కేఎం కరుణ కుమార్, ప్రధాన కార్యదర్శి సంగం శ్రీనివాస్, బూర్గంపాడు అధ్యక్షులు ఎం సత్యనారాయణ, భద్రాచలం అధ్యక్షులు జే శ్రీను, మహిళా కార్యదర్శి ఎం వి ఎల్ ప్రసన్న,సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, ఎస్ఎస్ఎం కాంప్లెక్స్ కన్వీనర్ సత్యనారాయణ,మండల కార్యదర్శి రమణమూర్తి,ఉపాధ్యాయులు బాలాజీ రాజు, మైనార్టీ గురుకులం ఉపాధ్యాయులు జీవన్ కుమార్, మురళి. బీసీ వెల్ఫేర్ పాఠశాల ఉపాధ్యాయులు అనిత తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే కి నివాళు లర్పించిన సండ్ర వెంకట వీరయ్య .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.బడుగు బలహీనవర్గాలకు ఆశ జ్యోతి ,భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త మరియు రచయిత జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళిలర్పించి, వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, అమరవరపు కృష్ణరావు, మేకల నరసింహరావు, మాధురి మధు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మారుతి సూరిబాబు, పంతంగి సాంబ, బెల్లంకొండ రాము, వేవులపల్లి మధు, వలి, మారికంటి శ్రీను, వినుకొండ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలతో సామాజిక పోరాటాలు నిర్వహిస్తాం

- డి ఈశ్వర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పెంట్లవెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాత్మ జ్యోతిబాపూలే 19వ శతాబ్దపు భారతదేశానికి చెందిన ప్రముఖ సంఘసంస్కర్త. ఆలోచనపరుడు. భారతదేశంలో ఉన్న కుల నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప నాయకుడని ఆయన మాట్లాడుతూ కొనియాడారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 లో మహారాష్ట్రలో సతారా జిల్లాలో జన్మించారు. ఆయన చిన్ననాటి నుండే సామాజిక దృక్పథంతో పనిచేశారు .మహాత్మ జ్యోతిరావు పూలే సనాతనం పేర ప్రజలను మోసపుచ్చడాన్ని సంస్కృతికరణ అని మహాత్మ జ్యోతిరావు పూలే 150 ఏళ్ల క్రితమే హెచ్చరించారు. కానీ నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీహార్ లో ఎన్నికల ప్రచారం చేస్తూ ఇండియా కూటమి సనాతనానికి వ్యతిరేకమని, తాము సనాతన ధర్మాన్ని పాటించే వారమని సెలవిచ్చారు. సనాతనమంటే శాశ్వతం అని అర్థం. అనాదిగా వస్తుందని వ్యవహారిక అర్థం. మోడీ నిజంగానే సనాతన ధర్మాన్ని పాటించే వారైతే ఢిల్లీ నుంచి మోడీ బీహార్ కు పుష్పక విమానానికి ఎక్కి రావాలి .సనాతనం పేరా ప్రజలను మోసపుచ్చడాన్ని సంస్కృతికరణ మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. బ్రహ్మ సమాజాన్ని స్థాపించారు ఇది ప్రధానంగా బ్రాహ్మణుల్లోని దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడింది. అనంతరం 1873లో జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ నెలకొల్పారు. సత్యశోధకుతో శూద్రులను, అతిశూద్రులను చైతన్యపరచాలని లక్ష్యంతో ఏర్పడింది. తమ కష్టంతో సంపదను సృష్టించే శూద్రులు ఈరోజు గొప్ప చదువులు చదవవచ్చు. పెద్దపెద్ద ఉద్యోగాలు చేయవచ్చు. పెద్దపెద్ద పదవులను సమర్థతతో నిర్వహించవచ్చు. అయినప్పటికీ వారి సామాజిక స్పృహ శిశు ప్రాయంలోనే ఉంది. పురాణాల్లో మనస్ఫూర్తితో తన స్థానం ఏమిటో గమనించలేని స్థితిలో శూద్రులు ఉండిపోవడానికి కారణం కూడా సంస్కృతికరణపై వారికి పెరిగిన మోజే. తమకు ఆ శాస్త్రాలు నష్టాన్ని గమనించలేనంత స్థితిలోకి జారిపోవడమే దానికి కారణం. ఇదే విషయాన్ని వివరిస్తూ పూలే హెచ్చరిక చేశారు. బిజెపి దగ్గర ఉన్న ప్రధాన ఆయుధం కూడా అదే. సనాతన ధర్మం మను ధర్మ శాస్త్రం. సావిత్రిబాయి పూలేను 9 ఏళ్ల వయసులో పెళ్లి చేసుకుని ఆమెకు చదువు నేర్పి పాఠశాలలు పెట్టిన గొప్ప నాయకుడు. మహాత్మ జ్యోతిరావు పూలే 34 పాఠశాలలు పెట్టారు. వితంతువులకు వితంతు వివాహాలను ఒక ఉద్యమంగా జరిపారు. వితంతు ఇవన్నీ ఏ శాస్త్రం నిషేధించిందో చెప్పాలని సవాలు చేశారు .కానీ పూలే దృక్పథం వేరు ఆయన వేదాలు, పురాణాలు, మనుస్మృతి వంటి శాసన నిండిన తోసిపుచ్చారు. నేడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సనాతన ధర్మ సిద్ధాంతం పేరుతో కష్టజీవులను ఎమర్చే రాజకీయాలను ఓడించి దూరం పెట్టడమే పూలేకు సరైన నివాళి అవుతుందని మహాత్మా పూలే హెచ్చరికను ఇప్పుడైనా అర్థం చేసుకుందాం. దానికి సిద్ధం అవుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, సిఐటియు నాయకులు తిమ్మస్వామి, గోవిందు, పెంటయ్య, శ్రీనివాసులు, చందు, మహిళా సంఘం నాయకురాలు గోవిందమ్మ, ప్రమీల, సురేష్, కుర్మయ్య, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు

## కేలోత్ దస్ మ నాయక్ దశ దినాకర్మకు హాజరైన

- జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్



సి కే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గంబాధావత్ హాథిరాం నాయక్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం సాయిరాం తండా గ్రామానికి చెందిన కె లోతు దశమ నాయక్ దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ గారు భద్రాద్రి కొత్తగూడెం జూలూరుపాడు మండలం సాయిరాం తండా గ్రామం గూగులోత్ శ్రీనివాస్ నాయక్ గారి మామగారు కేలోత్ దశమ నాయక్ పెద్దకర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులు కిషన్ నాయక్కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు కుర్ర రవి చందర్ నాయక్ హలవత్ రఘు నాయక్ హలవత్ కోటేశ్వరరావు తదితరులు

## మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 11
లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు గురువారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో రామ్ రెడ్డి, భగవత్ రెడ్డి, నరసింహారావు, వేణుగోపాలరావు దంపతులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మాల ధారణ చేసిన భక్తులు....

**41 రోజుల అనంతరం స్వామివారి సమక్షంలో విరమణ............**

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 11 :యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మాల ధారణ కార్యక్రమాన్ని భక్తులు చేపట్టారు. మంగళవారం రోజు శ్రీ స్వామివారి చెంతన భక్తులు సాంప్రదాయ దుస్తులతో మాలలు వేసుకున్నారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. మాల ధారణ భక్తులకు దేవస్థానం ప్రత్యేక సదుపాయం కల్పించినట్లు వారు చెప్పారు. 41 రోజుల తర్వాత శ్రీ స్వామివారి జయంతి రోజు పూజలు చేసిన అనంతరం మాలవిరమణ చేయనున్నట్లు వారు తెలిపారు. ఆలయ



ఉద్యోగులు కూడా మాలాధారణ చేసినట్లు వారు చెప్పారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి...

**నీటి ట్యాంకులను పరిశీలిస్తున్న మండలం స్పెషల్ ఆఫీసర్...**

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 10:** వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వెంకటాపురం, వేల్పుపల్లి, గుజ్జవానికుంట తండా,మోతీరామ్ తండాలో పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి సమస్యపై గ్రామస్తులతో చర్చించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. మిషన్ భగీరథ వాటర్ సప్లై తగ్గినచో , గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీకి సంబంధించిన బోర్ వాటర్ నుండి అందరికీ సరఫరా చేయడం జరుగుతుంది. గ్రామాల్లో నీటి సరఫరా సక్రమముగా చేయుచున్నారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో రానున్న రోజులలో నీటి సమస్య ఏర్పడితే ముందస్తు చర్యలకు గాను వ్యవసాయ బోర్లను అద్దె ప్రాతిపదికన తీసుకొనుటకు, అందుకు సంబంధించిన రైతులను గుర్తించడం జరిగినది అని తెలిపినారు. మోతీరాం తండాలో నీటి సమస్య లేకుండా చేయుట కొరకు ధర్మానాయక్ రైతు వద్ద బోరును అద్దెకు తీసుకోవడం జరిగింది. వ్యవసాయ బోరు నుండి ట్యాంకు వరకు పైప్ లైన్ వేయించడం జరిగిందని అన్నారు.ప్రతిరోజు సరఫరా చేయు నీటిలో క్లోరినేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. క్లోరోస్కోప్ ద్వారా క్లోరినేషన్ చేసిన నీటిని పరిశీలించడం జరుగుతుందని అని తెలిపారు. ప్రతి మాసం 1వ, 11వ, 21వ తేదీల్లో ట్యాంకులను శుభ్రం చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈరోజు గ్రామంలో ట్యాంకును శుభ్రం చేసినారు. పదివేల లీటర్ల నీళ్లకు 40 గ్రాముల చొప్పున బ్లీచింగ్ పౌడర్ ను కలిపి క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. మండలంలో ఏ గ్రామంలోనైనా నీటి సమస్య వచ్చిన తర్వాత ఇబ్బంది పడకుండా ఉండాలని ముందస్తుగానే గుర్తించి తగు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మెహర్ సాయి, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మట్ట విజయ్ కుమార్ దయానంద్.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** గురువారము ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు,ఈ వేడుకల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు,ఉదయం ఈద్గాల వద్ద ముస్లిం మత పెద్దలు ఖురాన్ విశిష్టతను తెలియజేశారు,అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని,పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

- మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి





**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం గురువారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జూలూరుపాడు ఎస్సి బాయ్స్ హాస్టల్లో ,జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మరియు పిల్లలకు చాక్లెట్స్ బిస్కెట్లు పంపిణి చేసేరు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారినవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతిలో నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, అట్టడుగువర్గాల ఆత్మగౌరవ పోరాటానికి విద్యనే ఆయుధంగా అందించిన పూలే మహాశయుని ఆశయసాధనకి కృషి చేయడం మనందరి బాధ్యత తెలియజేశారు ఈ కార్యక్రమంలో జెపిఆర్ ట్రస్ట్ అధ్యక్షులు ఇడుపుల రాజు కానిస్టేబుల్ కృష్ణ, ట్రస్ట్ సభ్యులు ప్రవీణ్ హాస్టల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి మహా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి టి మల్లికార్జున ప్రత్యేక పూజలు




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 11**

లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి శ్రీ టీ మల్లికార్జున రావు కుటుంబ సమేతముగా క్షేత్రమునకు విచ్చేసినారు. వారికి దేవస్థాన పాలకవర్గం వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, తదుపరి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. వీరికి దేవస్థానం అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసిన అనంతరం దేవస్థానం దేవస్థాన అనువంశిక ధర్మకర్త లు చైర్మన్ చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్, కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ వారలు శేష వస్త్రంతో సత్కరించి శ్రీ స్వామివారి మెమొంటో అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## నేడు గుండ్లపల్లి రఘునాథ పాలెం గ్రామాలకు కరెంట్ అంతరాయం-ఏ ఈ హరిష్ రెడ్డి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 11:** మఠంపల్లి మండల పరిధిలోని గుండ్లపల్లి రఘునాధపాలెం గ్రామాలకు నేడు కరెంటు అంతరాయం ఉంటుందని ఈ హర్ష రెడ్డి తెలిపారు

ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు 11 కెవి రఘునాథ పాలెం ఇండస్ట్రియల్ ఫీడర్లో లైన్ కింద ఉన్న చెట్లు కొడుతున్నందువల్ల రఘునాథ పాలెంలోని ఇండస్ట్రియల్ కన్స్యూమర్ కి,గుండ్లపల్లి గ్రామానికి మరియు వెంకటాయపాలెం గ్రామానికి విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందిని ఇట్టి విషయాన్ని గ్రామాల ప్రజలు



గమనించాలని తెలిపారు.

## జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

- కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ బీఆర్ఎస్ నాయకులు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహ ఆవరణంలో గురువారం టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ అనంతరం ఆయన మాట్లాడుతూ 19వ శతాబ్దపు భారతదేశానికి చెందిన ప్రముఖ సంఘసంస్కర్త. ఆలోచనపరుడు. భారతదేశంలో ఉన్న కుల నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప నాయకుడని ఆయన మాట్లాడుతూ ఆయన కొనియాడారు. జ్యోతిరావు పూలే 1827 లో మహారాష్ట్రలో సతారా జిల్లాలో జన్మించారు. ఆయన చిన్ననాటి నుండే సామాజిక దృక్పథంతో పనిచేశారు అలాగే ఆయనను ఆదర్శంగా తీసుకుని పెద్దపెద్ద ఉద్యోగాలు చేయవచ్చు. పెద్దపెద్ద పదవులను సమర్థతతో నిర్వహించవచ్చు అనీ ఆయన అన్నారు మహాత్మా జ్యోతి రావు పూలే మొట్టమొదటి మహిళా పాఠశాలలు ప్రారంభించిన గొప్ప మేధావి అని ఆయన మాట్లాడడం జరిగింది నిరంతరం ప్రజల పట్ల చదువు నేర్పించాలన్న తపన ఆయనలో ఉన్న గొప్ప అంశమని ఆయన అన్నారు తన భార్యకు చదువు నేర్పించి ఎన్నో పాఠశాలలు కట్టించిన గొప్ప మేధావి అంటూ ఆయన మాట్లాడుతూ కొనియాడారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## తిరుపతిజిల్లా- బాలాయపల్లి మండలంలో సిద్ధగుంట, పాపిరెడ్డిపల్లి, ఊట్లపల్లి , నిడిగల్లు పంచాయతీలలో రోడ్ షో నిర్వహించిన వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి

**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ రిపోర్టర్ (11-04-2024)** తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలాయపల్లి మండలంలో, సిద్దగుంట,పాపిరెడ్డిపల్లి,ఊట్లపల్లి, నీడిగల్లు గ్రామపంచాయతీ ల కి విచ్చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు, ఘనంగా స్వాగతించినారు, అనంతరం రోడ్ షో లో పాల్గొని ప్రజల ఉద్దేశిస్తూ రామ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ గడపగడప తిరిగినప్పుడు ప్రజల సమస్యలు విన్నాను చూసినాను అన్ని చెప్పారు. హామీ కూడా ఇచ్చాను చేస్తానని. నేను సమన్వయకర్తగా వచ్చిన ఒక సంవత్సరంలో సాధ్యమైనంత వరకు పనులన్నీ చేసినానని సమన్వయకర్తగా వచ్చిన నేను ఇన్ని పనులు చేసినాను. మిగిలిన పనులన్నీ నేను చేయాలంటే మీరందరూ నన్ను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీ గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు తీయస్తానని ప్రజల కు భరోసా ఇచ్చారు. మీ అందరికీ నేదురుమల్లి కుటుంబం గురించి బాగా తెలుసు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే మా యొక్క తత్వం అని చెప్పారు .నేదురుమల్లి వారిని నమ్ముకున్న ప్రజల యొక్క అభివృద్ధి చేయడానికి చూస్తామని చెప్పారు . జనార్దన్ రెడ్డి రాజ్యలక్ష్మి మ్మ వెంకటగిరి నియోజకవర్గానికి ఎంత అభివృద్ధి



చేశారో మీ అందరికీ తెలుసు వారు చేసినంత అభివృద్ధి చేయకపోయినా వారి పేరు మాత్రం నిలబెడతానని చెప్పినారు. మన జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు హామీలు ఇస్తారు కానీ నెరవేర్చరు. మాట ఇస్తే నిలబెట్టుకునే నాయకుడు కావాలా?మాట ఇచ్చి మాట తప్పే నాయకుడు కావాలా అని రామ్ కుమార్ రెడ్డి ప్రజలు అడిగినప్పుడు. మాకు మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకుడు మా జగన్ మోహన్ రెడ్డి కావాలని ప్రజలు కేరింతలు కొట్టారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి.

- పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మట్ట విజయకుమార్ దయానంద్.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని గురువారం నాడు స్థానిక మెయిన్ రోడ్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా దయానంద్ రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు ఇరువురు మాట్లాడుతూ జాతి ప్రగతికి నిత్య స్ఫూర్తి ప్రదాత బడుగు, బలహీన వర్గాల కోసం జీవితమంతా ఒంటరిగా పోరాడిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని ఆ మహనీయుడు చేసిన సేవలను కొనియాడారు. ఎందరో మహనీయుల యొక్క స్ఫూర్తితోనే మేము ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అటువంటి మహనీయులను నిత్యం స్మరించుకుంటూ వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చళ్ళగుల్ల నరసింహారావు, గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సుజలా రాణి, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, మరియు పద్మజ్యోతి, ఇనపనూరు శ్రీనివాస్, ఎన్ సి సి పొలిటికల్ వింగ్ నేషనల్ అధ్యక్షులు అలవాల కర్ణాకర్, మాజీ ఎంపీటీసీ వినుకొండ కృష్ణ, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు వీరివాడ నాగభూషణం, మల్లెల్లి శ్రీనివాస్, మరీదు ప్రసాద్, పెనుబల్లి మండల అధ్యక్షులు కర్రి కమలాకర్, కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోదేపల్లి వెంకటాచారి, రామ్ నరసింహారావు , బట్టు బాలకృష్ణ కంకటి రాములు, తిన్నవల్లి రంగారావు, చల్లారి వెంకటేశ్వరరావులి తో పాటుగా వివిధ ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## నల్లగొండ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం

- బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 11:** నల్లగొండ గడ్డపై బిజెపి జండా ఎగరటం ఖాయమని నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు హుజూర్ నగర్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో బీజేపీ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోబ్బా భాగ్యరెడ్డితో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచార వాహనాలను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం ప్రగతిపథంలో నడవాలంటే మోడీ నాయకత్వం మళ్ళీ రావాలని బీజేపీ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ గడ్డపై కషాయం జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలకు నల్లగొండ జిల్లా అడ్డగా మారిందని విమర్శించారు.అనంతరం శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలం బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు చింతకుంట్ల సోమిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు జగతయ్య పిన్నపురెడ్డి మల్లారెడ్డి బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు హిందూజా పత్తే పురం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆర్య పెద్ద సైదులు బక్కయ్య గూడెం మాజీ మూడో వార్డు మెంబర్ కేత సోమయ్య బిజెపి పార్టీ కండువా కప్పి వారికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, నియోజకవర్గ కన్వీనర్ అంబళ్ళ నరేష్, అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, వీరబాబు, బాల వెంకటేశ్వర్లు , నరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల దైవం, మహా సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే...



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 10:** అణగారిన వారికి, బడుగు బలహీన వర్గాల వారికి దైవం జ్యోతిరావు పూలే అని సామాజిక సమరసత వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కో కన్వీనర్ బండిరాజుల శంకర్ అన్నారు. జ్యోతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా ఆలేరులోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కుల నిర్మూలనకోసం పూలే చేసిన కృషి అనిర్వచనీయమైనదని ఆయన కొనియాడారు. జ్యోతిరావు పూలే తన సతీమణి, చదువుల తల్లి సావిత్రీ బాయి పూలేతో కలిసి మహిళల కోసం ఎన్నో విద్యాలయాలను స్థాపించి మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఎంతో కృషి చేసారని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సైతం పూలే దంపతులను తన గురువులుగా భావించి వారి మార్గంలో నడిచారని ఆయన అన్నారు. పూలే దంపతుల ఆశయ సాధనకు మనమంతా పూనుకోవాలని పిలుపునిచ్చారు.దీన శరణ్య సేవా సంస్థ అధ్యక్షులు చింతల సాయిబాబా, కాంగ్రెస్ మహిళా నాయకురాలు నీలం పద్మ, గుండ్ల గూడెం మాజీ సర్పంచ్ జూకంటి ఫౌల్, ఎస్.ఆర్.కె.వి. అకడమిక్ కో ఆర్డినేటర్ తరిగొప్పుల రమేశ్ నివాళులర్పించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక సభ్యులు చింతకింది కృష్ణ, నారగోని భీమేశ్, పరమేశ్వర్, తేరాల శంకర్, పరిదె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



**సీకె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 12.** స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి వలిగొండ మండలం. భువనగిరి జిల్లాలో భువనగిరి పట్టణంలో స్వర్ణకారుడు కీర్తిశేషులు గోన పెల్లి మల్లేశం చారి గారు హఠాత్ మరణించడం జరిగింది అందుకు జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి పరామర్శించి దశదినకర్మ కు 50 కిలోల బియ్యం వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది మరియు జిల్లా సహకారం ఉంటుందని కోరారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తంగళ్ళపల్లి గిరిధరాచారి మరియు పట్టణ అధ్యక్షులు దేవేంద్ర చారి ఐక్య సంఘం అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి జిల్లా సహకార సంఘం గౌరవ సలహాదారులు సొల్లేటి గోవర్ధన్ చారి ఈరోజు నరేష్ చారి మరియు జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణకారుని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు జిల్లా సంఘం నుండి పట్టణ సంఘం సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

## తొలి సామాజిక విప్లవ ఉద్యమ నాయకుడు అణగారిన వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ రిపోర్టర్ (11-04-2024)** తిరుపతి జిల్లా గూడూరులో భారతదేశం లో తొలి సామాజిక విప్లవ ఉద్యమ నాయకుడుగా సంఘ సంస్కరణల కు శ్రీకారం చుట్టిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని నాసిన భాస్కర్ గౌడ్ అన్నారు. గురువారం మహాత్మా జ్యోతి రావు పూలే 197 వ జయంతి వేడుకలను తిరుపతి జిల్లా గూడూరు లోని తాలూకా ఆఫీస్ రోడ్ లో ఉన్న మహనీయుల విగ్రహ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మాహాత్మా పూలే దంపతుల విగ్రహాలకు పలువురు బహుజన నాయకులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కమిటీ చైర్మన్ నాసిన భాస్కర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభ లో దళిత నాయకులు అరవ పార్వతయ్య మాట్లాడుతూ దేశం లో దళిత,బహుజనులు వివక్షత నుంచి విముక్తి పొందేందుకు విద్య ద్వారా కృషి చేసిన స్ఫూర్తి ప్రధాతలు పూలే దంపతులు అన్నారు. అగ్రవర్ణాలు దురాచారంగా పేర్కొంటూ మహిళా విద్య ను అణచి వేస్తున్న రోజులలో తన సతీమణి సావిత్రి భాయి పూలే ను ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహనీయుడు పూలే అన్నారు. భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ స్థానికంగా మహనీయుల విగ్రహాలను గూడూరు పట్టణంలో ఏర్పాటు చేయించి సహకరించిన ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల సమాఖ్య రాష్ట్ర సమన్వయ కర్త ఉడతా శరత్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో జీవించేలా కృషి చేసిన త్యాగధనుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. విద్య లేనితనమే వెనుకబాటు తనానికి మూల కారణం అని చాటి చెప్పి బడుగు,బలహీన వర్గాల విద్యాభివృద్ధికి సేవలందించిన మహనీయుడు పూలే అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారన్నారు. జై భారత్ ఎమ్మెల్యే అభ్యర్థి గోర్రిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళా విద్యను ప్రోత్సహించి మహిళలకు విద్య ఎంత అవసరమో తెలిపినటువంటి మహానుభావుడు జ్యోతిరావు పూలే ఆనాడు ఆయన చేసిన పోరాటపటమే నేడు అనగారినవర్గాల అభ్యున్నతికి ఎంతో దోహద పడిందని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా నాయకులు సీహెచ్ ప్రభాకర్,విగ్రహాల నిర్వహణ కమిటీ సభ్యులు దాసరి కృష్ణ,సీపీఎం నాయకులు జోగి శివయ్య, పామంజి మణి,బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం ఎల్ టీ ప్రసాద్, బహుజన నాయకులు బీ వీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్ గా దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు

పాల్గొన్న ముస్లిం పెద్దలు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భాగ్యరాజ్



**చేగుంట ఎప్రిల్,11 ( సి కే న్యూస్ )** రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం ఉదయం చంధాయిపేట లోని లిఈద్ -గా లి దర్గా లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించి ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని, రంజాన్ పండుగ సందర్భంగా యావత్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందాయిపేట గ్రామ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం!!!





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 11 :** సంఘసంస్కర్త అభ్యుదయ వాది మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని వక్తలు కొనియాడారు
ఆలేరు మండలం, కొలనుపాక గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలను జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అంటరానితనాన్ని రూపుమాపడం కోసం సత్యశోధక్ సమాజ్ స్థాపించి అణగారిన వర్గాల కోసం కృషి చేశాడని కొనియాడారు. మహిళలకు విద్య అవసరమని భావించి తన భార్యనే సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది మహిళలకు విద్యా అవకాశాలు కల్పించాడని కొనియాడారు మహాత్మ జ్యోతిరావు పూలే సమ సమాజం కోసం తన జీవితాంతం కృషి చేశాడని కొనియాడారు కావున మహనీయుని ఆశయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జై భీమ్ యూత్ గౌరవాధ్యక్షులు గడ్డం నాగరాజ్ అధ్యక్షత వహించగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజయేందర్ రెడ్డి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మామిడాల సోమయ్య గౌడ ఐక్య సాధన సమితి బిజెపి నాయకులు అంకిరెడ్డి శ్రీను అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర మామిడాల నరసింహులుభీమగోని సంతోష్ గౌడ్ కురుమ సంఘం అధ్యక్షులు మలగ సాయిలు బాపూజీ రచక సంఘం అధ్యక్షులు మామిడాల బాల మల్లేష సభ్యులు మామిడాల శంకరు వార్డు మెంబర్ అమృతం బాలరాజ్ యూత్ నాయకులు మామిడాల భానుచందర్ బండపల్లి మహేష్ కాటంరాజుఏదునూరి భాస్కర్ మామిడాల కిరణ్, ముదిరాజ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ జై భీమ్ యూత్ అధ్యక్షులు బల్లపు సంపత్ కుమార్ యూత్ సభ్యులు మేకల రాజలింగం బల్లెపు శ్రీకాంత్ మేకల బాలరాజుగడ్డం కార్తీక్ చేవుల నవీన్ తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపిన ఎమ్మెల్యే కుంభం





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 11:** భువనగిరి పట్టణం లోని నూతన ఈద్గా లో ఈద్ ఉల్ ఫిత్ర్,రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్,ఉపాధ్యక్షులు ఇస్తి యాక్ అహ్మద్ కు,మరియు ముస్లిం మైనారిటీ లకు భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఇంతియాజ్ మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా నమాజ్ చదవడానికి,నూతన మరియు పాత,ఈద్ గా లో ఏర్పాట్లు చేసిన,ఎమ్మెల్యే కుంభం తో పాటు మున్సిపాలిటీ చైర్మన్ కమిషనర్ గార్లకు సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మౌలానా,ఫేరోజ్ అడ్వకేట్ రహీం,ఇక్బాల్ చౌదరీ ఇస్మాయిల్,ముజీబ్,రహీం నయీమ్,అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 197వ మహాత్మా పూలే జయంతి వేడుకలు.

- స్వర్ణ కారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వాస్తవ్యులు కొండపర్తి బాలా చారి స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మహాత్మా పూలే 197వ జయంతి వేడుకలో సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినారు మహాత్మా పూలే ఆశయ సాధనాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ఇటుకల దేవేంద్ర చారి పట్టణ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధార చారి ఐక్య సంఘం అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి పాల్గొన్నారు.

## "పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం".. సముద్రాల శ్రీనివాస్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు.



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 11:** పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయంమని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్అన్నారు. సుస్థిర సమర్థ ప్రభుత్వము బిజెపి పార్టీకే సాధ్యం మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలనలో జటిలమైన సమస్యలను పరిష్కరించడం జరిగింది. 10 సంవత్సరాల పాలనలో కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ అమలు చేసిన ప్రజాసంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎంతో సంతృప్తితో ఉన్నారు ఆయుష్మాన్ భారత్. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన. విశ్వకర్మ. రైతు నిధి ఉద్యోగ రంగా రిజర్వేషన్లు తదితర అన్ని పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారు..కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయం మని ధీమా వ్యక్తం చేశారు..

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 11:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అలేరు పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ భరతమాత ముద్దు బిడ్డ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి,నిత్య స్ఫూర్తిప్రదాత గా కొనియాడారు. ఈ సందర్భంగా పూలే గారికి నమస్సుమాంజలి తెలియజేసారు.

## భారతీయ జనతా యువమోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులుగా దంతూరి అరుణ్ కుమార్ నియామకం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 12.** భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా దంతూరి అరుణ్ కుమార్ కి యువ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామక పత్రం ను అందచేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వలిగొండ మండల,జిల్లా,రాష్ట్ర నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

## మతసామరస్యానికి ప్రత్యేక రంజాన్ పండుగ

- మఠంపల్లి మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ ఏప్రిల్ 11:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మఠంపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. అందులో భాగంగా గురువారం ఈద్గాల వద్దకు ముస్లిం సోదరులు భారీగా చేరుకొని మసీదులో 10:30 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అక్కడ ముస్లిం సోదరులు భక్తి భావంతో ఆప్యాయతంగా ఒకరినొకరు ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదనంతరం మజీద్ నుండి ముస్లిం సోదరులు పెద్దలు పాదయాత్రగా నడుచు కుంటూ ఈద్గా దగ్గరకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఇట్టి కార్యక్రమంలో ముస్లిం పెద్దలు సుభాని మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినం అన్నారు. ప్రతి ఏడాది హిందూ ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. ముస్లిం సోదరులు 30 రోజులు కఠోర ఉపవాస దీక్షలు ఉండి భక్తి శ్రద్ధలతో నమాజ్ చేస్తూ అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖశాంతులతో జీవించే విధంగా చూడాలని అల్లాని కోరారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మజీద్ ల వద్ద వచ్చిన భక్తులకు పాయసాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎస్ కె గౌస్ జలీల్ కుదాన్ సాదిక్యు రహీం లాల్ బుడా తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో పవిత్రమైన రంజాన్ పండుగ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చేగుంట ఏప్రిల్ 11. సి కె న్యూస్:** చేగుంట మండల పట్టణ కేంద్రంలో గురువారం నాడు రంజాన్ పండుగ సందర్భంగా సూఫీ రియాల్టీ సొల్యూషన్ ఆఫీస్ లో సాబేర్ బాయ్ ఆధ్వర్యంలో తేనేటి విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ మాసాపేట శ్రీనివాస్ అయిత పరంజ్యోతి ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నమాంజనేయులు ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు చౌదరి శ్రీనివాస్ కాశ, బోయిన శ్రీనివాస్ కన్యారం సతీష్ జనార్ధన్ మాజీ సర్పంచ్ జగన్ గౌడ్ మాజీ సర్పంచ్ నగేష్ సెట్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం సిపిఎం కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే 197వ జయంతి.

● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,ఘనీభవించిన అంటరానితనం, కుల భావనల నిర్మూలన కు పూలే చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి పాలకుల పై ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి సభ గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అందరికీ విద్య" అందించడానికి ఆయన చేసిన తొలిదశ పోరాటపు లక్ష్యాలకు ఆదర్శంగా తీసుకుని.. విద్యను కొంతమందికి మాత్రమే పరిమితం చేయాలనే దురు ద్దేశ్యంతో నేటి పాలకులు రూపొందిస్తున్న కుటిల విద్యా విధానాలపై మలిదశ పోరాటాన్ని సంధించాలని, అందరికీ విద్య నందించేందు కై నడుం బిగించాలని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం తమ హక్కులని తెలుసుకున్న ప్రజలు అణచివేతను జ్యోతిరావు పూలే ఎదిరించారని, ధిక్కార స్వరాలు వినిపించారని, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను గుర్తెరిగి వాటిని మాన్పించే ప్రయత్నాలు మహిళలే చేశారని, వితంతు పునర్వివాహాలకు పునాది వేసారని, అన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని , బ్రాహ్మణ ఆధిపత్యాన్ని జ్యోతి రావు పూలే తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. నేడు దేశంలో కులం, మతం ,ప్రాంతీయతత్వం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తున్నారని, భారత రాజ్యాంగం రద్దుచేసి ఆ స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ ప్రయత్నాలను అడ్డుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, సంద్ర భూపేంద్ర న్యూ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు విజయ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## అమరుల త్యాగం చిరస్మరణీయం.

● సిపిఐ, ( ఎం ఎల్ ),ఎన్ డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కా..కానూరి తాత (కానూరి వెంకటేశ్వర రావు) 9వ వర్ధంతి, శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాట యోధుడు శ్ర సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కా..పైలా వాసుదేవరావు 14వ వర్ధంతుల సందర్భంగా ఈరోజు ఇల్లందు పట్టణంలోని 1వ వార్డులో కా..కానూరి తాతా, కా..పైల వాసుదేవరావు ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు కా...బి రాంసింగ్ మాట్లాడుతూ..........

ప్రజలందరూ సమానంగా బ్రతికే సమ సమాజాన్ని కాంక్షిస్తూ పురోగమిస్తున్న భారత విప్లవోద్యమంలో ఆటతో పాటతో దోపిడిదారుల గుట్టు విప్పుతూ ప్రజలను చైతన్య పరిచిన కళా సాంస్కృతిక సేనాని కానూరి తాత, నక్సల్‌బరి పిలుపుతో ఉపాధ్యాయ వృత్తిని వదులుకొని శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటంలో అగ్రభాగాన నిలిచి గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమంలో తన చివరి శ్వాస వరకు నడిచిన కా..పైల వాసుదేవరావు లు తమ జీవితంలో కమ్యూనిస్టు విలువలను పాటిస్తూ రాజ్యం విధించిన నిర్బంధంలో కష్టనష్టాలను ఓర్చుకుంటూ ఎంతో నిబద్ధతతో తమ చివరి శ్వాస వరకు కూడా విప్లవోద్యమం లో నిలిచి తుది శ్వాస విడిచారని వారికి విప్లవ జోహార్లు అర్పించడం అంటే వారి ఆశయాలను కొనసాగించ డమేనని నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ నియంతృత్వ ధోరణితో బ్రాహ్మణ హిందుత్వ శక్తులను పెంచి పోషిస్తూ ప్రజలను మతం మత్తులోకి దింపు తున్నారని ఈ క్రమంలో కార్పొరేట్ శక్తులను బలపరుస్తూ ప్రభుత్వ రంగాలన్నిటిని కూడా కార్పొరేటు రంగానికి ధారా దత్తంగా అప్పగిస్తున్నారని ప్రజా స్వామికవాదులపై విప్లవోద్యమం పై తీవ్ర నిర్బంధాన్ని పెంచుతూ ప్రజాస్వామ్య విలువలను కూని చేస్తూ ప్రతిపక్ష పార్టీల పై ఇడి, సిబిఐ లాంటి సంస్థలను ప్రయోగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను కూల్చాలని బిజెపి ప్రభుత్వం తీవ్రమైన ప్రయత్నం చేస్తుందని ఇలాటి సమయంలో ప్రజలంతా తీవ్రంగా ప్రతి ఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు అమరులు చూపిన ప్రతిఘటన పోరాట బాట మార్గమని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జి ఎల్ బి కే ఎస్ నాయకుడు బిన్ కాంతారావు, ఏ ఐ కె ఎమ్ ఎస్ నాయకుడు మండల వీరయ్య, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎ సాంబ, జిల్లా కోశాధికారి జె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖుర్షీద్ భాయ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు అలాయ్ బలాయ్



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 11:పవిత్రమైన మాసంగా భావించే రంజాన్ మాసంలో ఉపవాసాలు ముగించుకుని రంజాన్ పండుగను గురువారం ఆలేరులో ముస్లిం సోదరులు కన్నుల పండువగా జరుపుకున్నారు.రంజాన్ పండుగను పురస్కరించుకుని మసీద్, ఈద్గాలలో నమాజ్ చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రేమ సేవా సదన్ డైరెక్టర్,ఆలేరు ప్రెస్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా,ప్రేమ సేవా సదన్ ప్రతినిధి ఎండి.బాబు ఆధ్వర్యంలో తన మిత్ర బృందంతో రంజాన్ పండుగ ఘనంగా జరుపుకున్నారు.రంజాన్ పండుగను పురస్కరించుకొని పాత్రికేయ మిత్రులు,రాజకీయ నాయకులు,అధికారులు, శ్రేయోభిలాషులు కుర్షిత్ భాయ్ ని కలిసి రంజాన్ శు భాకాంక్షలు తెలుపగా, మిత్రులందరికీ తేనేటి విందు తో పాటు, అలయ్ బాలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజకీయ మిత్రులు, శ్రేయోభిలాషులు,జర్నలిస్టులు, సహ స్నేహితులు పాల్గొన్నారు.

## సోమారం గ్రామం లో భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ వేడుకలు.

ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు.





సీ కే న్యూస్ రాజపేట , ( మహమ్మద్ జహంగీర్ ),ఏప్రిల్ 11,నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి 30వ రోజు నెలపొడుపు చూసిన మరుసటి రోజు ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలను సోమారం గ్రామంలో ముస్లిం సోదరులు ఈద్గాలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు, మసీదు మత ప్రబోధకులు ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేకత ఆధ్యాత్మికత మరియు దేశభక్తి పరమత సహనం, ఐక్యత, సామాజిక సేవ లాంటి చక్కని అంశాలను ముస్లిం సోదరులకు అర్థమయ్యేలా వివరించారు, నిరుపేద ఆకలి గుర్తించి వారికి సహాయపడే విధంగా చెల్లించే ఫిత్రా (దానం) ప్రత్యేకతను ముస్లిం సోదరుల బాధ్యతలను ఆయన తమ ప్రవచనంలో గుర్తు చేశారు , ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ముస్లింలు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపు కున్నారు, ఖబరస్థాన్ సందర్శించి అమరులను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ,రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి అత్తరు, సెంటు వాసనలతో, ప్రత్యేక వంటకం ఖీర్ సేమ్యా , బిర్యాని రుచులను బంధు మిత్రులతో ఆస్వాదిస్తూ పండుగ జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో మహమ్మద్ బషీర్, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ అంకుశ వలి, మహమ్మద్, రహీమ్, మహమ్మద్ అన్వర్ , ముస్లిం యూత్ సభ్యులు పాల్గొన్నారు



## అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడంలో ఏఎస్పీ సేవలు భేష్,



టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 11,భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో తనదైన మార్క్ చూపిస్తూ విధులు నిర్వర్తిస్తూ ప్రజలతో మన్ననలు పొందుతూ ఏజెన్సీ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడంలో తనదైన శైలిని చూపిస్తున్న భద్రాచలం ఏఎస్పీ సేవలు అభినందనీయమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి అన్నారు. గత నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా శాంతి భద్రతల పర్యవేక్షణ భాగంగా మంత్రి కాన్వాయ్ తగిలి గాయపడి భద్రాద్రి రామయ్య దయవల్ల పెను ప్రమాదం నుండి తప్పి తికిత్స అనంతరం తిరిగి విధులు నిర్వర్తిస్తున్న భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ను గురువారం సీనియర్ జర్నలిస్ట్ అనిల్ రెడ్డి ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడంలో ఏఎస్పి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా అనిల్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సంపత్ రెడ్డి ఈశ్వర్ లక్మన్ వివిధ ఛానళ్లకు చెందిన రిపోర్టర్లు పాల్గొన్నారు.





## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు

సి కే న్యూస్ రాజపేట (మహమ్మద్ జహంగీర్ ) ఏప్రిల్ 11:ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పర్వదిన వేడుకలు రాజాపేట మండలం సోమవారం గ్రామంలో లోని ఈద్ గా వద్ద ఘనంగా నిర్వహించారు. గురువారం ముస్లింలు చిన్న పెద్ద తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో మహమ్మద్ బషీర్, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ రహీమ్ మహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. మరియు ముస్లిం సోదరులు లకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.

## హలో యువత. ఛలో దౌల్తాబాద్



చేగుంట ఏప్రిల్ 11 ( సి కే న్యూస్ )తెలంగాన రాష్ట్రంలో మే 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మెదక్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ వెంకటరామ రెడ్డి గారికి మద్దతుగా సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు, దుబ్బాక శాసన సభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలో ఈనెల 13వ తేదీన దౌల్తాబాద్ విఆర్ఆర్ గార్డెన్ లో జరిగే "యువగర్జన సభకు" నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి భారీ సంఖ్యలో విద్యార్థి %ఆ% యువత %ఆ% "సోషల్ మీడియా పాల్గొన్ని "యువగర్జన సభను" విజవంతం చెయ్యాలని కోరుచున్నాము.

దౌల్తాబాద్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు
భానుప్రసాద్‌జి

## వందేళ్ల ఓయూ - విద్యార్థుల ఎడ్యుకేషనల్ టూర్.



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఏప్రిల్ 11: వందేళ్ల చారిత్రక ఉస్మానియా యూనివర్సిటీ ఎందరో మహానుభావులను ఈ దేశానికి అందించిందని నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వల్లమల రాజశేఖర్ అన్నారు. గురువారం నలంద డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు వందేళ్ల ఓయూ కి నలంద విద్యార్థుల ఎడ్యుకేషనల్ టూర్ ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓయూ లో ఉన్న ప్రతీ డిపార్ట్మెంట్ కార్యాలయాలను, కాలేజ్ ని చూపించి, వాటి చరిత్రను అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోలు విష్ణు కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కట్టెల లింగస్వామి, అధ్యాపకులు శీనప్ప, అంజయ్య, నాగలక్ష్మి, రాములు, మహేష్, మాధురి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి సీనియర్ నాయకులు గార్లపాటి పెద్దలాలు మరణం బాధాకరం,,

● మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న

● సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్



సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కొత్తూరు గ్రామపంచాయతీకి చెందిన గార్లపాటి పెద్దలాలు మరణించటం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఏఐటీయూసీలో కీలకంగా పనిచేసే నిరంతరం సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాటంలో ముందుండి నడిపించిన నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయామని అన్నారు వారి కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గార్లపాటి వీరభద్రం, పత్తిపాటి మహేష్,ఎస్కే బుడెన్ నిమ్మటూరి లచ్చయ్య, గార్లపాటి శివకృష్ణ,నరసింహారావు, నివాళులర్పించారు

## గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ ఆత్మీయ సమ్మేళనం..

● భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ని ఉగాది శుభాకాంక్షలు తెలిపిన..జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 11:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ సమ్మేళనానికి యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా భైరీ విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరే స్వరూప గౌడ్, డైరెక్టర్ ఆరే మల్లేశం గౌడ్, బైరి రమేష్ గౌడ్, నమిలె రాజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.